జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు : 14




2 లో..

**స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం**

# ప్రజల ప్రాణాలతో చెలగాటం...



- చందనపల్లి డంపింగ్ యార్డ్ ..
- చెత్త డంపింగ్ యార్డ్‌తో ప్రజల గోస..
- అనారోగ్య పాలవుతున్న ఐదు గ్రామాల ప్రజలు...
- దట్టమైన పొగతో ప్రజలు ఉక్కిరి, బిక్కిరి...
- కలుషితమైతున్న ఉదయ సముద్రం త్రాగునీరు..
- తక్షణమే డంపింగ్ యార్డ్ ని తొలగించాలని గ్రామాల ప్రజల అర్థనాదాలు..

**నల్గొండ మార్చి 12(ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డ్ తో దుర్గంధ వాసన భరించలేక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్రతిరోజు నల్లగొండ మున్సిపాలిటీ లోని 48 డివిజన్ల నుంచి సుమారు 130 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను ఈ డంపింగ్ యార్డులో వేస్తున్నారని తరలించిన చెత్తను ఉదయం, సాయంత్రం తగలబెట్టడంతో నల్లగొండ మండలంలోని చందనపల్లి ఖాజీరామారం, శేషమ్మగూడెం, పెద్ద సూరారం, చిన్న సూరారం, అల్లిగూడెం, పజ్జురు, గ్రామాల ప్రజలు ఈ కాలుష్యం బారిన పడుతున్నారని మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

వార్త 2లో





2

**మత సామరస్యానికి ప్రతీక రంజాన్**

## నల్గొండలో ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో ఘనంగా దావత్-ఏ-ఇఫ్తార్

**నల్గొండ మార్చి 12 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్ తాలూకు దారి మసీదులో ఆల్ ఇండియా మజ్లిస్-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ ఆధ్వర్యంలో దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ మాసం ప్రాముఖ్యతను వివరించి, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ద్వారా ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకోవడం ఎంతో గొప్ప సంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాల ఏఐఎంఐఎం ఇంచార్జ్ మరియు యాక్టివ్ మెంబర్ సయ్యద్ అలీమ్, హైదరాబాద్ మాజీ కార్పొరేటర్ ముర్తుజ, ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియోద్దీన్ అడ్వకేట్, సీనియర్ ఏఐఎంఐఎం మాజీ కౌన్సిలర్ హాషం సాబ్, ఏఐఎంఐఎం కార్పొరేటర్లు రఫీ ఉద్దీన్ హాజీ, సమీయుద్దీన్ నదీమ్, మొయినుద్దీన్ మొయినా, అబ్దుల్ మాలిక్ (జనరల్ సెక్రటరీ), ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ యాక్టివ్ మెంబర్ మొహమ్మద్ అలీ, 22వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ హుస్సేన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని సామూహికంగా ఇఫ్తార్ చేసుకున్నారు.





**సర్పంచులు గ్రామాభి వృద్ధిపై దృష్టి సారించాలి**

వార్త 14లో

# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం.

## నల్లబండగూడెంలో మెగా వైద్య శిబిరం.

## 400 మందికి పరీక్షలు.

**కోదాడ రూరల్. మార్చి 12( ప్రజాజ్యోతి)**

పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కృషి అభినందనీయమని సర్పంచ్ అలసకాని భవాని శరభేశ్వరరావు అన్నారు. గురువారం నల్లబండగూడెం గ్రామంలో చక్కా చన్నయ్య జ్ఞాపకార్థం ఐషు ప్రొడక్ట్స్ అధినేత చక్కా హరిబాబు సహకారంతో యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో దాదాపు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సామాజిక సేవలో స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విశిష్ట అతిథిగా పైడిమర్రి సత్యబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు,యధా సుధాకర్,ట్రస్ట్ సభ్యులు హైమావతి, శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు,అనిల్ గ్రామ పెద్దలు వైస్ సర్పంచ్ యరమల అరుణ, శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ సుశీల బెంజిమన్,రంగారావు గారు ,నల్లపాటి నరసింహారావు,సుధాకర్,ముంద్ర శివరామ కృష్ణ,మొదల రాజా,ఎదులాపు నరసింహారావు,ముంద్ర సీతయ్య,మాగంటి ముత్తయ్య,బోయిల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**యాదాద్రి జిల్లా ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**హాజరైన పలువురు మైనారిటీ ప్రముఖులు**

**భువనగిరి,మార్చ్ 12**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ ప్రముఖ న్యాయవాది, సామ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు ముస్లిం మైనారిటీ షాదీ ఖానా లొ ఇఫ్తార్ విందును, ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీలకు సోదర భావంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా పవిత్ర రంజాన్ మాసంలో,ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ, ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషా లతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు.అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ గంగ జమున తహేజీబ్ లాంటి పండుగ వాతావరణం గత ఏండ్ల నుండి భువనగిరి లొ కొనసాగుతుందని దానికి నిదర్శనం ప్రముఖ అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి అని అన్నారు.అదే విధంగా కుల మతాలకు అతీతంగా తన దగ్గరికి వచ్చే క్లయింట్ లకు ఉచితంగా సేవలు అందిస్తున్నారని వారు ఇచ్చిన ఇఫ్తార్ విందు దేవుడు స్వీకరించాలని అన్నారు. వారికి వారి కుటుంబానికి అల్లాహ్ ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయని అన్నారు.అలాగే ఎల్లప్పుడూ ముస్లిం, మైనార్టీలకు ఇతర వర్గాల వారికి న్యాయపరంగా అందుబాటులో ఉంటారని తెలిపారు.హిందూ ముస్లిం బేదాభిప్రాయం లేకుండ అందరు కలిసి మెలిసి ఉండాలని ఇఫ్తార్ పార్టీ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లొ 8వ వార్డు,కౌన్సిలర్ మజహర్ బబ్లు,ఎండీ ఇస్తియాక్ అహ్మద్ శేక్ మీరా రజా హుస్సేన్,ఎండీ రహీం,ఎండీ అంజాద్,ఎండీ సల్మాన్,ఎండీ ఆసిఫ్,ఎండీ ఇస్మాయిల్ ఎండీ రహీం ముత హర్ మాసూద్,ఇస్తియాక్ నాజిమ్,రహీం అంజాద్ అహ్మద్,ఎండీ రిజ్వాన్,ఎండీ వసీమ్,ఎండీ మసి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటం...

**చందనపల్లి డంపింగ్ యార్డ్ ..**

**చెత్త డంపింగ్ యార్డ్ తొ ప్రజల గోస..**

**అనారోగ్య పాలవుతున్న ఐదు గ్రామాల ప్రజలు...**

**దట్టమైన పొగతో ప్రజలు ఉక్కిరి, బిక్కిరి...**

**కలుషితమైతున్న ఉదయ సముద్రం త్రాగునీరు..**

**తక్షణమే డంపింగ్ యార్డ్ ని తొలగించాలని గ్రామాల ప్రజల అర్థనాదాలు..**



**నల్గొండ మార్చి 12(ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డ్ తో దుర్గంధ వాసన భరించలేక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్రతిరోజు నల్లగొండ మున్సిపాలిటీ లోని 48 డివిజన్ల నుంచి సుమారు 130 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను ఈ డంపింగ్ యార్డులో వేస్తున్నారని తరలించిన చెత్తను ఉదయం, సాయంత్రం తగలబెట్టడంతో నల్లగొండ మండలంలోని చందనపల్లి ఖాజీరామారం, శేషమ్మగూడెం, పెద్ద సూరారం, చిన్న సూరారం, అల్లిగూడెం, పజ్జూరు, గ్రామాల ప్రజలు ఈ కాలుష్యం బారిన పడుతున్నారని మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. చెత్తా చేదారంతో పాటు కుళ్ళిన కళేబరాలు ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ లో పడి వేయడంతో భరించలేని దుర్గంధ వాహనతో చందనపల్లి గ్రామ ప్రజలతోపాటు, పలు గ్రామాల ప్రజలు డెంగి, మలేరియా, శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారు.





చందనపల్లి గ్రామం గత 20 సంవత్సరాల క్రితం ఉదయం సముద్రం ప్రాజెక్టు కింద ముంపు గురై తాటికల్, సురారం రోడ్లో పక్కన ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగింది. ప్రజలు ఇక్కడ ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న తరుణంలో చందనపల్లి గ్రామ శివారు ఉదయ సముద్రం పక్కన చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో అప్పటినుంచి ఇప్పటివరకు గత 20 సంవత్సరాలుగా చెత్త డంపింగ్ యార్డ్ దుర్గంధ వాసనతో ప్రజలు సావాసం చేస్తున్నామ ని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రతినిత్యం నల్లగొండ నుండి దాదాపు 60 నుంచి 70 ట్రాక్టర్లు చెత్తను తరలించడం జరుగుతుంది. చెత్తతోపాటు కుళ్ళిన కళేబరాలు కూడా రావడంతో కుక్కలు మాంసపు కసితో సైన్య విహారం చేస్తూ పక్కనే ఉన్న 565 రహదారిపై వెళ్తున్న వాహనదారుల, పాదచారులపై దాడులు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ మహిళ రైతు కొన్ని రోజుల తర్వాత రేబిస్ వ్యాధితో బాధపడుతూ మృతిచెందిన సంఘటన చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ నుంచి టాక్టర్ల ద్వారా తెచ్చిన చెత్తను అక్కడున్న సిబ్బంది సాయంత్రం సమయంలో తగలబెట్టడంతో ఆ చుట్టుపట్టు ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మడంతో పక్కనే ఉన్న రహదారి పై వెళ్తున్న వాహనదారులకు పాదచారులకు రోడ్డు కనపడక ఉదయ సముద్రం కాలువలు పడి మృతి చెందిన సంఘటనలు కూడా చాలా చోటు చేసుకున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు . ఈ దట్టమైన పొగ చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామాలలో చేరి గాలి ఆడక ప్రజలు ఉక్రిబిక్కిరి శ్వాస కోసం వ్యాధులతో బాధపడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ డంపింగ్ యార్డ్ నుండి విపరీతమైన దుర్గంధ వాహనతోపాటు దోమలు సైనవిహారం చేస్తూ గ్రామాలకు చేరి ప్రజల పై దాడి చేయడంతో డెంగీ, మలేరియా తదితర వ్యాధులతో అనారోగ్య పాలవుతున్నామని పేర్కొంటున్నారు. ఈ నీటిని ప్రజలు తాగడంతో పలు రోగాల పాలవుతున్నారని వారు వెల్లడించారు. ఈ చెత్త డంపింగ్ యార్డ్ తో తాము అనారోగ్య పాలవుతున్నామని దీనిని ఇక్కడి నుంచి తొలగించాలని చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులను, అధికారులను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో పలు రాజకీయ పార్టీల నాయకులు తమను గెలిపిస్తే ఇక్కడ నుండి చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగిస్తామని చెప్పి గెలవగానే ఇచ్చిన హామీని మర్చిపోతున్నారని ప్రభుత్వాలు అధికారులు మారుతున్నారు తప్ప ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ ను మాత్రం తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రజల ఆవాసాల సమీపంలో ఉన్న ఈ చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



**ప్రాణాలు తీస్తున్న చెత్త డంపింగ్.. దాసరి సుదర్శన్..**

చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ లో కుళ్ళిన మాంసపు కళేబరాలు పడి వేయడంతో కుక్కలు సైన్య విహారం చేస్తూ మాంసపు కసితో వ్యవసాయ భూమి వద్దకు వెళు ్తన్న మా అమ్మను కుక్కలు దాడి చేయడంతో రెబీస్ వ్యాధితో మృతిచెందని దాసరి సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలని కోరారు.

**దట్టమైన పొగతో శ్వాస కోస వ్యాధులతో బాధపడుతున్నాం..**

సామాజిక కార్యకర్త సురిగి రమేష్ గౌడ్ డంపింగ్ యార్డ్ లో చెత్తకు మున్సిపల్ సిబ్బంది నిప్పు అంటించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి దట్టమైన పొగ ఏర్పడి చుట్టుపక్కల ప్రాంతాలకు ఎగబాకి ఊపిరి ఊపిరి ఆడక శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నామని సామాజిక కార్యకర్త సురిగి రమేష్ గౌడ్ తెలిపారు. వెంటనే డంపింగ్ యార్డ్ ను జన సంచారం లేని ప్రాంతాలకు తరలించాలని కోరారు.

**చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలి.. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి..**

ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ ద్వారా చుట్టూ పక్క గ్రామాల ప్రజలు దుర్గంధ వాసనను, దోమల దాడిని భరించలేక పోతున్నారని. అదేవిధంగా పక్కనే ఉన్న ఉదయ సముద్రం తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. డంపింగ్ ద్వారా వచ్చిన పొగతో పక్కనే ఉన్న 565 రహదారి కనపడక వాహనదారులు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేశారు..

# తెలంగాణ ఉద్యమ నేత సంజయ్ దాస్ భవిష్యత్ రాజకీయ దారిపై చర్చ

**నల్గొండ మార్చి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**




తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ రాజకీయ దిగ్గజం కూనూరు సంజయ్ దాస్ గౌడ్ భవిష్యత్ రాజకీయ దారి ఎటువైపు అన్నదానిపై రాజకీయ వర్గాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఉద్యమ కాలం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన సంజయ్ దాస్ ప్రస్తుతం తన రాజకీయ ప్రస్థానానికి కొత్త దిశను నిర్ణయించే దశలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారం, ఉద్యమకారుల సంక్షేమం, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఆయన నిరంతరం స్పందిస్తూ వస్తున్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తన భవిష్యత్ రాజకీయ నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు శాసన మండలి చైర్మన్ గుత్తా సుకెందర్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.. వేముల వీరేశశ్ మొదటి సారి ఎమ్మెల్యే గా ఉన్న రోజుల్లో ఆయన నీడ లాగా ఉంటూ నియోజకవర్గం లో అన్ని కార్యక్రమాల్లో సంజయ్ దాస్ పాల్గొనేవారు.. దింతో అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరుతాడని రాజకీయ వర్గాల్లో జోరు చర్చ నడుస్తుంది. తెలంగాణ ఉద్యమం నుండి బీఆర్ఎస్ అగ్ర నేతలు మాజీ మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు అత్యంత సన్నిహితుడిగా ముఖ్య అనుచరుడి గా సంజయ్ దాస్ కు మంచి పేరు ఉంది దీంతో బిఆర్ఎస్ లో లేదా తెలంగాణ జాగృతిలో చేరుతానని ప్రజల్లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం వివిధ రాజకీయ పార్టీల నుండి ఆహ్వానాలు ఉన్నాయని సమాచారం. అయితే ప్రజా ప్రయోజనాలు, ఉద్యమ లక్ష్యాలు, తెలంగాణ ఆత్మగౌరవం ప్రధానంగా ఉండే విధంగా తన రాజకీయ నిర్ణయం తీసుకుంటానని సంజయ్ దాస్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కార్యకర్తలు, అనుచరులతో సమావేశమై తదుపరి రాజకీయ కార్యాచరణపై సంజయ్ దాస్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



## ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్ర త కల్పించాలి




**తుంగతుర్తి, మార్చి 12,(ప్రజా జ్యోతి):**

ఆశ కార్యకర్తలకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా నాయకురాలు జయమ్మ అన్నారు.గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో పల్లె దవఖాన ముందు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆశా కార్యకర్తలకు 18 వేల జీతం, ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల అయినప్పటికీ నేటి వరకు కూడా ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలు చాలీచాలని జీతాలతో సతమతం అవుతున్నారని అన్నారు.దీంతో కుటుంబ పరిస్థితి భారంగా మారిం దన్నారు, ప్రభుత్వం 18 వేల జీతం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఆశలకు 40 శాతం మాత్రమే జీతాలు ఇచ్చి, మిగిలిన వారికి జీతాలు పంపిణీ చేయక పోవడం దురదృష్టకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం మండల నాయకురాలు సుజాత, కమలమ్మ ,రాజేశ్వరి, లీలమ్మ, యాగలక్ష్మి శోభా, పద్మ, వెంకటమ్మ ,సరితా, సంధ్య ,కోకిల, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బహుదూర్ పేటలో దౌర్జన్యాలు ఆపాలి

### ప్రజల మధ్య చిచ్చుపెట్టి

### కులాల మధ్య పంచాయతీ

**ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బాహదురుపేట ఆరో వార్డులో రౌడీ షీటర్ వేధింపులు పెరిగాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆలేరు సీఐ యాలాద్రి కి వినతి పత్రం అందజేసే అనంతరం వారు మాట్లాడుతూ బహదూర్ పేటకు చెందిన జంపాల దశరథ అనే రౌడీషీటర్ ప్రజల మధ్య చిచ్చుపెట్టి కులాల మధ్య పంచాయతీ లు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. అతడు చెప్పినట్లు వినని వారిపై ఇతరులతో ఫిర్యాదులు చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో తరచు గొడవలు కక్షలు దౌర్జన్యాలకు పాల్పడడంతో అతనిపై ఆలేరు పోలీస్ స్టేషన్ లో రౌడీషీద్ నమోదు అయినట్లు వారి పేర్కొన్నారు. అయినప్పటికీ రాజకీయ శిక్షలతో గ్రామంలో కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య తగాదాలు సృష్టిస్తూ సామరస్య వాతావరణాన్ని చెడగొడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని వార్డుల్లో శాంతిభద్రతలను కాపాడాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వట్టిపల్లి శ్రీనివాస్, సిద్ది మల్లయ్య, కర్రీ యాదగిరి, పరిష నరేష్, కర్రీ సత్తయ్య, బర్మ కిష్టయ్య, గజరాజు ప్రకాష్, కర్రె సత్తమ్మ, స్వరూప, యాదమ్మ, మహేశ్వరి, గంగమ్మ ,నవీన్, శ్రీకాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.



## సేవతో పేరు సంపాదిస్తున్న గంగాధరి సుధీర్ కుమార్

**ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి**



సమాజ సేవను జీవిత లక్ష్యంగా తీసుకొని ప్రజల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు పొందుతున్న యువ నాయకుడు గంగాధరి సుధీర్ కుమార్. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన ఆయన, ఒక రాజకీయ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పని చేస్తూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.సామాజిక ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తూ ఆలేరు మండలంలోని సుమారు 16 గ్రామాల్లో తమ సామాజిక వర్గానికి చెందిన కుమ్మరి సంఘం గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి కుమ్మరి సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చారు. ఈ కృషికి గుర్తింపుగా ఆయనను కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.సమాజంలో వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు సహాయం చేయడం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తోడుగా నిలవడం, అవసరమైన సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలను ఆయన నిరంతరం కొనసాగిస్తున్నారు. తన పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి అవసరాలను గుర్తించి సహాయం చేయడం ఆయన ప్రత్యేకత.సమాజానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా గంగాధరి సుధీర్ కుమార్కు గతంలో "సోషల్ సామ్రాట్ అవార్డు", "సేవా రత్న అవార్డు"లు లభించాయి.అంతేకాకుండా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి "విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో కూడా ఆయన పేరు నమోదు కావడం విశేషం. సేవా భావం, సామాజిక చైతన్యం, ప్రజల పట్ల నిబద్ధతతో ముందుకు సాగుతున్న గంగాధరి సుధీర్ కుమార్, యువతకు ఆదర్శంగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి తన వంతు పాత్ర పోషిస్తున్నారు.భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు.



# కర్ల రాజేష్‌కు న్యాయం చేయకుంటే సీఎం పర్యటనను అడ్డుకుంటాం:

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరిక

## ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ..

## అధికారుల సస్పెన్షన్లు కాదు, హత్య కేసులు నమోదు చేయాలని డిమాండ్



**కోదాడ టౌన్ ,మార్చి12 (ప్రజా జ్యోతి):**

కోదాడచిలుకూరు చిత్రహింసల కారణంగా దళిత యువకుడు కర్ల రాజేష్ మరణించి నాలుగు నెలలు గడిచినా బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ నెల 14న హుజూర్ నగర్ పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన గురువారం ఒక బహిరంగ లేఖ రాశారు. రాజేష్ కుటుంబానికి న్యాయం చేయకుండా, బాధ్యులను కఠినంగా శిక్షించకుండా హుజూర్ నగర్ గడ్డపై అడుగుపెడితే ప్రజా నిరసన తప్పదని, సీఎం కాన్వాయ్‌ను అంగుళం కూడా కదలనివ్వబోమని ఆయన హెచ్చరించారు.?సస్పెన్షన్లతో కాపాడటం దేనికి సంకేతం? కోదాడ ప్రాంతానికి చెందిన దళిత బిడ్డ కర్ల రాజేష్‌ను పోలీసులు హింసించి చంపిన ఘటన జరిగి నాలుగు నెలలు గడిచినా ఆ కుటుంబం కన్నీళ్లు ఇంకా ఆగలేదు. ఈ దారుణానికి కారణమైన అధికారులను కేవలం సస్పెన్షన్లతో, ప్రమోషన్లతో కాపాడుతున్నారు. వారిని వెంటనే సర్వీస్ నుండి తొలగించి, హత్య కేసులు నమోదు చేసి జైలుకు పంపడంలో ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోంది?" అని నిలదీశారు.?మంత్రుల ప్రమేయంపై మౌనం ఎందుకు? ?ఈ దళిత బిడ్డ హత్య వెనుక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ప్రమేయం ఉందని సాక్షాత్తు మందకృష్ణ మాదిగ ఆధారాలతో సహా ఆరోపణలు చేస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేవలం తన మంత్రులను, పదవిని కాపాడుకోవడం కోసమే దళిత బిడ్డల ప్రాణాలను తాకట్టు పెడుతున్నారా? అని ఘాటుగా విమర్శించారు. బాధితులను పరామర్శించే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేదా మంత్రి దంపతులకు లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.?"ఎస్పై స్థాయి అధికారులను కూడా తొలగించే ధైర్యం లేని స్థాయిలో మీ ప్రభుత్వం ఉంది. మా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా హుజూర్ నగర్ వస్తే ప్రజల తరఫున మీ పర్యటనను అడ్డుకుంటాం. పోలీసుల లాఠీలకు, కేసులకు భయపడే వారు ఇక్కడెవరూ లేరు. ప్రజాస్వామ్య పద్ధతిలోనే మా నిరసనను వ్యక్తం చేస్తాం" అని స్పష్టం చేశారు. ?కర్ల రాజేష్‌కు న్యాయం జరిగి, దోషులైన పోలీస్ అధికారులను, వారికి అండగా నిలిచిన రాజకీయ నాయకులను శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. మార్చి 14న హుజూర్ నగర్‌లో సీఎం పర్యటన నేపథ్యంలో మల్లయ్య యాదవ్ చేసిన ఈ హెచ్చరిక ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

# చిల్లంచర్ల వరలక్ష్మి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**మునగాల, మార్చి 12 ప్రజా జ్యోతి**

స్వాతంత్ర సమరయోధుడు చిల్లం చర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రి విద్యాలయ నందు పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వరలక్ష్మి కుమారులు కందిబండ సత్యనారాయణ, చిల్లంచర్ల గిరిధర్ మాట్లాడుతూ, ఇటీవల ఆరోగ్యంతో మరణించిన తమ తల్లి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు నేడు దుస్తులు పంపిణీ చేశామని, ఇంకా భవిష్యత్తులో కూడా మండలంలోని పేద ప్రజలకు మరియు విద్యార్థులకు పలుసేవ కార్యక్రమాలు నిర్వహించనున్నామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో చల్లంచర్ల వరలక్ష్మి కుటుంబ సభ్యులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతకు దుకాణదారుల సహకారం అవసరం

## దుకాణ యజమానులతో పంచాయతీ సమావేశం

**మునగాల, మార్చి 12 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మునగాల గ్రామంలో దుకాణదారులు మరియు బల్క్ వేస్ట్ జనరేటర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రతను కాపాడడం, వ్యర్థాల సక్రమ నిర్వహణపై ఈ సమావేశంలో దుకాణదారులకు వివరించారు. గ్రామంలో సర్వీస్ రోడ్లలో ఏర్పడే వ్యర్థాలను సేకరించేందుకు ప్రతి మంగళవారం,





గురువారం, శనివారం రోజుల్లో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను మధ్యాహ్నం 03:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు తెలిపారు. దుకాణదారులు తమ వద్ద ఉన్న చెత్తను నిర్ణీత సమయానికి ట్రాక్టర్‌కు అందజేయాలని సూచించారు. అలాగే రోడ్లపై, కాలువలలో చెత్త వేయకూడదని హెచ్చరించారు. అదేవిధంగా సొంత భవనాలు మరియు అద్దె భవనాలలో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి దుకాణ యజమాని తప్పనిసరిగా గ్రామ పంచాయతీ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తెలియజేశారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం ద్వారా వ్యాపారాలు చట్టబద్ధంగా కొనసాగించవచ్చని, పంచాయతీ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జిఎంఆర్ సిబ్బంది, దుకాణ యజమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ కంపాస్ బాక్స్ పంపిణీ మ్యానేజింగ్ ట్రస్టి దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్

**మునగాల మార్చి 12 ప్రజా జ్యోతి :**

స్థానిక మండల కేంద్రం లోని ట్రినీటి హై స్కూల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల నందు పదవతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్, ఏరైజార్స్,పెన్సిల్స్,శాప్సనార్స్ లు బేతెస్థ ఫౌండేషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ అందించినారు. అనంతరం బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసి 10 కి 10% మార్కులు సాధించాలని మరియు ట్రినీటి హై స్కూల్ పాఠశాలకు, టీచర్స్ కు తల్లి తండ్రులకు మంచి పేరును తీసుకురావాలని భవిషత్ లో ఉన్నత స్థాయికి చేరాలంటే పదవతరగతి మార్కులు ఎంతో ఉపయోగపడతాయనీ అన్నారు. ఈ కార్యక్రమం లో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, ట్రినీటి ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ కరస్పొండెంట్ మల్లంగి వనజ, ప్రిన్సిపాల్ డా ముల్లంగి జాకబ్ రాజు, పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

- ఫైర్ స్టేషన్ ఆఫీసర్ డాక్టర్ బాబు.




**చిలుకూరు మార్చి 12:( ప్రజా జ్యోతి )**

పాఠశాల విద్యార్థులు ఇంటి వద్ద జరిగే గ్యాస్ ప్రమాదాలు ఇతర అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలని గ్రామాలలో ఇళ్లల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు కోరారు, మండల కేంద్రాల్లోని పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల యందు గురువారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంట గ్యాస్ లీకేజీ ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో భవనాలపై నుంచి కిందకి మనసులని తాడు కట్టి ఎలా కిందికి దింపాలనో తదితర విషయాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజారావు, లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్ నాగయ్య, ఎఫ్ ఎఫ్ టి ప్రవీణ్, ఫైర్ ఫైటర్స్ డి ప్రకాష్, డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు,

# పదోవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

- మాజీ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య.

**చిలుకూరు మార్చి 12 :( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల నందు గురువారం పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ప్రధానంగా విద్యార్థులు ఆరోగ్యం మీద సమయం మీద విషయం మీద దృష్టి పెట్టి అవగాహనతో కూడిన విద్యను అలవర్చుకోవాలని అనవసరమైన ఆందోళన చెందుద్దని గతంలో చదివిన విషయాలను మననం చేసుకుంటూ నిర్భయంగా నిశ్చలంగా




ప్రశాంతంగా మనోధైర్యంతో పరీక్షలు రాయాలని దిశ నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో, విద్యార్థులకు స్వీట్లు హాల్ టికెట్లు ఇచ్చి నిండు మనసుతో దీవించి వారంతా విజయం సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారాం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల్ని దీవించారు,


# ఘనంగా తిరుపతమ్మ - అంకమ్మ తల్లుల 16 రోజుల పండుగ

## సంప్రదాయబద్ధంగా మహిళల బోనాల ఊరేగింపు

## పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు

**చింతలపాలెం, మార్చి 12 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ



తిరుపతమ్మ తల్లి, అంకమ్మ తల్లి ఆలయంలో 16 రోజుల పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 16 రోజుల పండుగలో



భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. సంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను మహిళలు తలపై మోసుకుని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పులు, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాలతో మండల కేంద్రం అంతా భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణానికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పండుగలో భాగంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తన్నీరు శివ, ధర్మకర్తలు తన్నీరు కొండ, భీమిశెట్టి సత్యనారాయణ, భూక్యా మోతీరాం, యరగాని వెంకటేశ్వర్లు, తోడేటి కృష్ణంరాజు, బాణావత్ రమణ నాయక్, చిత్తలూరి లాలయ్య, కారింగుల బ్రహ్మయ్య, మామిడి గోపి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన ఎర్రజెండా కోసం కడవరకు నిలబడ్డ నికార్సైన కమ్యూనిస్టు ఉయ్యాల కొండయ్య

**కొండయ్య మరణం సీపీఎం ఉద్యమాలకు తీరని లోటు**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**మునగాల మార్చి 12 ప్రజా జ్యోతి ):-**

నమ్మిన సిద్ధాంతం కోసం తను మోసిన ఎర్రజెండా ఆశయాల కోసం కడవరకు నిలబడ్డ నికార్సైన కమ్యూనిస్ట్ కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామ సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక ఖాయం పై పూలమాల వేసి జోహార్లు అర్పించిన అనంతరం జరిగిన అంతిమ యాత్ర లో ఆయన మాట్లాడుతూ కొండయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా ఎత్తుకొని దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కొనీ ఎత్తిన ఎర్రజెండాను దించకుండా పార్టీని కాపాడటంలో కొండయ్య ముఖ్య పాత్ర పోషించాడానీ అన్నారు.కొండయ్య గారు చిన్న వయసు నుండి ఎత్తిన ఎర్ర జెండా భుజాన వేసుకొని జెండాలు దించకుండా ఆటుపోటులు,నిర్బంధాలు ఎదురైనా కూడా గ్రామంలో ముఖ్యనాయకత్వం హత్యకు గురైన మొక్కవోని ధైర్యంతో పార్టీ కోసం సైనికుడి లాగా పని చేశాడని అన్నారు.గ్రామంలో ఎర్రజెండా పట్టుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టడంలో కొండయ్య ముఖ్య పాత్ర నిర్వహించాడానీ అన్నారు.ఆదిరెడ్డి గారికి కుడి భుజంగా ఉండి గ్రామంలో పార్టీని కాపాడుతూనే నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా పనిచేశారని అన్నారు. ఆయన వార్డు మెంబర్ గా, సింగిల్ విండో డైరెక్టర్ గా,గీత కార్మిక సంఘంలో అనేక బాధ్యతలు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని అన్నారు. గ్రామంలో ప్రజల మధ్య ఎలాంటి పంచాయతీలు వచ్చిన పెద్దన్న పాత్ర పోషించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేశాడని అన్నారు. ఆయన పని చేయడమే కాకుండా తన కొడుకు ఉయ్యాల నర్సయ్య ను విద్యార్థి,యువజన ఉద్యమంలో పనిచేసే విధంగా ప్రోత్సహించారని అన్నారు. నరసయ్య కూడా ఎస్ఎఫ్ఐ ఉద్యమం నుండి పార్టీలో పనిచేసి తన వంతు పార్టీ కోసం పని చేస్తున్నాడని అన్నారు. గ్రామంలో అభివృద్ధి కోసం కృషిచేసిన కొండయ్య సమసమాజ స్థాపన కోసం పోరాటం చేయడంలో కొండయ్య ముందు వరుసలో ఉన్నాడని అన్నారు. పూటకొక పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో చిన్నతనం నుండి కడవరకు ఎర్రజెండా పట్టుకొని పోరాటం చేసిన కొండయ్య బ్రతికినంత కాలం తన కుటుంబాన్ని పోషించుకుంటూనే గ్రామాభివృద్ధి కోసం పాటుపడి ప్రజలకు సేవ చేసాడని పేర్కొన్నారు. ఈ దేశంలో అందరికీ దోపిడీ లేని సమాజం రావాలని ఎర్రజెండా పట్టుకుని అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. కొంతమంది నాయకులు కష్టాలు,ఇబ్బందులు రాగానే పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో కొండయ్య మాత్రం ఎన్ని ఇబ్బందులు వచ్చినా అన్నిటినీ అధిగమించి ఎర్రజెండా కోసం పరితపించి పనిచేశాడని అన్నారు. నీతి నిజాయితీగా పార్టీకోసం పనిచేసిన కొండయ్య ఆశయ సాధనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతిమయాత్రకు ముందుగా కొండయ్య భౌతిక కాయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కొండయ్య గారి మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున సంతాపం సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు,కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, ధనియాకుల శ్రీకాంత్,పల్లె వెంకట్ రెడ్డి,వత్తెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, షేక్ సైదా,నరసింహారావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అనంతగిరి హుజూర్నగర్ రూరల్ మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, హుస్సేన్ జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు సిపిఎం మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి,మండవ వెంకటాద్రి,వీరబోయిన వెంకన్న,సోమపంగ నరసయ్య, తుమ్మల సతీష్ గ్రామ శాఖ నాయకులు మార వెంకట్రెడ్డి బొంత స్వరూప వార్డు మెంబర్లు నాగమణి నారాయణ రమేష్ రాములమ్మ రేణుక శివ డివైఎఫ్ఐ నాయకులు కోడి సత్యనారాయణ షేక్ ఖాసిం వల్లి గ్రామ నాయకులు న్యాయవాదులు రాధాకృష్ణమూర్తి సుధాకర్ రెడ్డి శరత్ బాబు హనుమంతరావు కోటిరెడ్డి సూర్యాపేట న్యాయవాదులు నూకల సుదర్శన్ రెడ్డి బత్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



# పబ్లిక్ టాయిలెట్ నిర్మాణంపై స్థానికుల అభ్యంతరం

## టాయిలెట్ వద్దు ఇబ్బందులు పడలేం25వ వార్డు ప్రజల ఆందోళన

**కోదాడ టౌన్,మార్చి12 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 25వ వార్డు చేపల మార్కెట్ సమీపంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ ప్రతిపాదనపై వార్డు కౌన్సిలర్, స్థానికులు మండిపడుతున్నారు. గత పదేళ్లుగా వినియోగంలో లేని పాత టాయిలెట్‌ను కూల్చివేసిన అధికారులు, అదే స్థలంలో మళ్లీ కొత్తది నిర్మించాలని చూడటం సరికాదన్నారు. రాత్రివేళల్లో అసాంఘిక





కార్యకలాపాలు, మద్యం సేవించడం వంటివి సాగుతున్నాయన్నారు. ఇరుకైన గల్లీ కావడంతో వర్షం వస్తే నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ నుంచి బస్టాండ్ వరకు పలు టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయని అవే వాడకంలో లేవని వార్డులో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయమంటే నిధులు లేవని చెప్పే కమిషనర్ ప్రజలకు ఉపయోగపడని చోట నిధులు ఖర్చు చేయడం దుర్వినియోగమేనని విమర్శించారు. తమ అభ్యర్థనను కాదని ఇక్కడ టాయిలెట్ నిర్మించాలని చూస్తే ఊరుకోమన్నారు.ఎట్టి పరిస్థితుల్లో టాయిలెట్ నిర్మించకుండా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ బాబా తాబుసం, జంపాల భద్రయ్య, భూలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాసరావు, మజీద్,ముత్యాలరావు, జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# హృద్రోగికి పునర్జన్మ.. ఆఫ్-పంప్ బైపాస్ విజయవంతం

## యశోద హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సేవలు

## యశోద హాస్పిటల్ లో క్లిష్టమైన ఆపరేషన్లు సైతం విజయవంతంగా చేశాం.

## గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి

**కోదాడ టౌన్, మార్చి మార్చి12 (ప్రజా జ్యోతి):**

తీవ్రమైన గుండె జబ్బుతో పాటు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడినట్లు ప్రముఖ గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి తెలిపారు. గురువారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన రక్తనాళాల్లో అడ్డంకులు ఉండటం, షుగర్, బీపీ వంటి సమస్యల వల్ల ఈ కేసు అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. గుండెను ఆపకుండా నిర్వహించే 'ఆఫ్-పంప్' పద్ధతిలో బైపాస్ శస్త్రచికిత్స చేసి రోగిని ప్రాణాపాయం నుంచి రక్షించామన్నారు. శస్త్రచికిత్స జరిగిన రోజే వెంటిలేటర్ తొలగించామని, ప్రస్తుతం ఆమె పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని వివరించారు. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఎంతటి క్లిష్టమైన కేసులనైనా విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ అన్ని రకాల





వసతులు, వైద్య బృందం ఉన్న ఆసుపత్రులలో చికిత్స చేసుకోవాలన్నారు. అతి త్వరలోనే జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు కోదాడలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం లక్ష్మణ్ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి. సర్పంచ్

**నాగారం మార్చి 12 ప్రజా జ్యోతి.**

పశువుల్లో గాలి కుంటు వ్యాధి నివారణకు రైతులు టీకాలు తప్పనిసరిగా వేయించాలి అని డి కొత్తపల్లి సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్ అన్నారు. గురువారం వెటర్నరీ డాక్టర్ రవి సమక్షం లో 85 గేదెలకు 20 తెల్లపశువుల కు టీకాలు వేయించారు.



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి పశు సంపాదన సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జె వి వో వై.నాగరాజు ఎల్ ఎస్ ఏ టి.మురళి దాసరి నవీన్ రైతులు బయ్యం అర్వపల్లి భయం నవీన్ ఏనుగుల మల్లేష్ నాగరాజు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన.ఎస్సై చిరంజీవి.

**నాగారం మార్చి 12 ప్రజా జ్యోతి.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచర కార్యక్రమంలో భాగంగా నాగారం పోలీసుల ఆధ్వర్యంలో



ఈరోజు మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను ఎస్సై చిరంజీవి సందర్శించారు.ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఎస్ఐ చిరంజీవి,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు అందించారు. విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటూ నిరంతర సాధన చేస్తే లక్ష్యాలను ఆదుపుచ్చుకోవచ్చని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు.పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం ధైర్యం కల్పించారు.లక్ష్యం కోసం నిరంతర సాధన చేయాలని శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. చేరుతారని క్రింది స్థాయిలోనే కష్టపడటం అలవాటైతే పై తరగతులకు పోతే సులభతరం అవుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉండడానికి డాక్టర్ శ్రీకాంత్ సర్పంచ్ భూమండ జయమ్మ శ్రీనివాస్ నివారణ టీకాలు



గురువారం వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశాన్ని ప్రతి ఒక పశువుల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగల నికిత మహేందర్, మదర్ డైరీ చైర్మన్ బల్దా సిద్ధులు, భూమండ శ్రీకాంత్, బుగ్గ సిద్ధులు, బొబ్బిలి మధు, బుగ్గ శ్రీశైలం , విటల్ రెడ్డి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# గురుకులంలో విద్యార్థినుల ప్రతిభకు వేదికైన కాన్ఫియన్స్

## - క్రీడా--సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశముఖీ గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న కాన్ఫియన్స్ 2026లో భాగంగా రెండవ రోజు వివిధ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. క్రీడల విభాగంలో 100,





200, 400 మీటర్ల పరుగు పందాలు, షాట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, కబడ్డీ, క్యారం, చెస్ పోటీలు జరిగాయి. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, మిస్ ఆర్డిసి పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాన్స్ న్యాయనిర్ణేతగా కొరియోగ్రాఫర్ సుచిత్ర చంద్రబోస్, సింగర్ గీత మాధురీ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్లెక్స్ వాక్ మిస్ ఆర్డిసి పోటీలకు సినీనటి, యాంకర్ రష్మీ గౌతమ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. మధ్యాహ్నం లిట్ స్ఫైర్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన యువ కవి సమ్మేళనంలో సినీ గీత రచయిత అనంత శ్రీరామ్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గడ్డం మోహన్ రావు పాల్గొని యువ కవయిత్రుల ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ విద్యాలయాల అధికారులు జాయింట్ సెక్రటరీ పి.ఎస్.ఆర్. శర్మ, మల్టీ జోనల్ ఆఫీసర్ రజిని, స్టేట్ ఆఫీసర్ నిర్మల, జోనల్ ఆఫీసర్ విద్యా విద్యాంజలి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. రమాదేవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# పది పరీక్షల సర్వం సిద్ధం

## 12 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 2,840 మంది విద్యార్థులు

## - ఎం ఇ ఓ ధర్మానాయక్

మిర్యాలగూడ మార్చి 12, ( ప్రజాజ్యోతి ):

ఈ నెల 14నుండి ప్రారంభం అయ్యే ఎస్ఎస్సి( పది )పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మార్సి భావనంలో విలేఖరులతో మాట్లాడుతూ మండలం, పట్టణానికి చెందిన 2,840 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, అందుకుగాను 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలలో, 8 ప్రైవేట్ పాఠశాలల భవనాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రెవిన్యూ అధికారులు, సిబ్బందితో సిట్టింగ్ స్క్వాడ్ ఉంటుందని ఆ శాఖ అధికారులే నియమిస్తా రని ఆయన తెలిపారు. అదేవిధంగా




జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ కూడ తనిఖీ చేస్తారని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాధమిక వైద్య సహాయ శిబిరం ఉంటుందని, వేసవి కాలం ఉన్నందున ఓఆర్ఎస్ పాకెట్లు ఉంటాయన్నారు. అదేవిధంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షలకు 2 సెట్ల ప్రశ్నపత్రాలు వచ్చాయని తెలిపారు.

# గానుగు పల్లిలో 162 పశువులకు టీకాలు

నాంపల్లి,మార్చి,12 (ప్రజా జ్యోతి):పశుసంవర్ధక శాఖ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గానుగు పల్లి గ్రామంలో పశువులకు టీకాలు చేయడం జరిగింది.ఇందులో మొత్తం 162 పశువులకి టీకాలు వేశారు.అలాగే ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం కుడా నిర్వహించడమైనది.రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి మదన్ మోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



ఆకులపల్లి పర్వతాలు, రైతులు, మండల పశువైద్యుడు డాక్టర్ మదన్ మోహన్, ఎల్ ఎస్ ఏ వెంకన్న, గోపాల మిత్ర సూపెర్వైజర్ ప్రసాద్ మరియు మైత్రి సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం కూలి వ్యక్తి మృతి

గరిడేపల్లి మార్చి 12(ప్రజా జ్యోతి):

విద్యుత్ స్తంభం కూలి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సై నరేష్ వివరాల ప్రకారం పాలకీడు మండలం బెట్టతండ గ్రామానికి చెందిన మాలోతు లక్ష్మ (37) హుజూర్నగర్ కోర్టుకు ఓ కేసు నిమిత్తమై వెళ్తున్నాడు. ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడ జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొండపల్లి గ్రామానికి చెందిన కాపా శ్రీనివాస్ అనే లారీ డ్రైవర్ తన లారీ మీద పెద్ద పడవను రాజమండ్రి నుంచి సంకేశుల డ్యామ్ వద్దకు తీసుకెళు _న్నాడు.గరిడేపల్లి మండల కేంద్రం లోనీ గుండాలమ్మ గుడి వద్దకు చేరుకునేసరికి ఎదురుగా వస్తున్న గేదెల ను తప్పించే క్రమంలో లారీలో ఉన్న పెద్ద పడవ డివైడర్ మీద ఉన్న సెంట్రల్ లైటింగ్ ను తాకడంతో అది విరిగి అటుగా హుజూర్ నగర్ కు వెళ్తున్న మాలోతు లక్ష్మా మీద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు అంబులెన్స్ లో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స



పొందుతూ మృతి చెందాడు. మృతి భార్య లక్ష్మీబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. కాగా మృతునికి ముగ్గురు కుమార్తెలు , ఒక కుమారుడు కలరు.

# బంకాపురంలో ఉచిత పశుగర్భాకోశ చికిత్స శిబిరం:

నిడమానూరు,మార్చి 12(ప్రజాజ్యోతి): నిడమానూరు మండలంలోని బంకాపురం గ్రామంలో గోపాల మిత్ర సేవా కేంద్రం వద్ద గురువారం నల్లగొండ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భాకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. అదేవిధంగా గాలికుంటు టీకాలు వేయడం జరిగింది . ఉచిత శిబిరంలో 45 గేదెలు ఎదకు రాని పశువులకు చికిత్స చేయడం జరిగింది.అలాగే 15 గేదెలకు చూడి నిర్ధారణ పరీక్షలు చేశారు .25 లేగ దూడలకు నట్టల మందు తాగించడం,బలహీన పశువులకు చికిత్స చేయుటం జరిగింది. అనంతరం అవసరమైన పాడి రైతులకు ఉచిత మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వున్నం



చిన్నవెంకటేశ్వర్లు, ఉపసర్పంచి బుసి రవి, అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, మండల పశు వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ,జేవివో శ్రీదేవి , గోపాల మిత్ర సూపర్వైజర్ సిహెచ్ రవి కిరణ్ ,గ్రామ పాడి ,రైతులు గోపాల మిత్ర కొప్పెర నాగయ్య, సిబ్బంది సీహెచ్ సరిత ,పాల్గొన్నారు.



# కోదాడలో 'కల్తీ' కాటు.. వంట నూనె పేరుతో స్లో పాయిజన్!

## 'రైస్ బ్రాన్' ముసుగులో ప్రాణాంతక దందా

## ఏపీ నుంచి దిగుమతి,కోదాడ కేంద్రంగా హైదరాబాద్‌కు సరఫరా

## హోటళ్లు, దుకాణాలే లక్ష్యంగా అక్రమ వ్యాపారం

## రేషన్ బియ్యం, గంజాయి, కల్తీ నూనె, ధాన్యం, ఇసుక,ఏదైనా అడ్డదారే!

**కోదాడ రూరల్,మార్చ్ 12 (ప్రజాజ్యోతి ):**

కోదాడ పట్టణం కల్తీ వ్యాపారానికి అడ్డాగా మారుతోంది.




సామాన్యుడు ఆరోగ్యంగా ఉంటాడని నమ్మి కొనే 'రైస్ బ్రాన్' వంట నూనె పేరుతో కొందరు కిలేడీ వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గత కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ నకిలీ నూనె దందా తాజాగా వెలుగులోకి రావడంతో పట్టణంలో ఒక్కసారిగా కలకలం రేగింది.పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి అతి తక్కువ ధరకు లభించే నాసిరకం, వ్యర్థపు నూనెలను ట్యాంకర్ల ద్వారా కోదాడకు తరలిస్తున్నారు. ఇక్కడి శివారు ప్రాంతాల్లోని రహస్య స్థావరాలలో ఈ నూనెకు రంగులు, రసాయనాలు కలిపి ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల 'రైస్ బ్రాన్ ఆయిల్' డబ్బాల్లో నింపుతున్నారు. చూడ్డానికి అసలు నూనెలాగే కనిపించేలా ప్యాకింగ్ చేస్తూ వినియోగదారులను నిలువునా ముంచుతున్నారు.

### హైదరాబాద్‌కు అక్రమ రవాణా:కోదాడ కేంద్రంగా


తయారవుతున్న ఈ కల్తీ నూనె కేవలం స్థానికంగానే కాకుండా, రాజధాని హైదరాబాద్‌కు మరియు ఏపీలోని సరిహద్దు ప్రాంతాలకు భారీగా సరఫరా అవుతోంది. ప్రతిరోజూ ఆటోలు, డీసీఎంల ద్వారా ఈ నకిలీ సరుకును తరలిస్తున్నట్లు సమాచారం. తక్కువ ధరకే వస్తుండటంతో పట్టణంలోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న చిన్న కిరాణా దుకాణాల నిర్వాహకులు ఈ నూనెను కొనుగోలు చేసి ప్రజలకు వడ్డిస్తున్నారు.ఈ కల్తీ నూనె వాడటం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర రోగాలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ విషపూరిత వ్యాపారంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నిద్రపోతున్న అధికారులు:

ఏళ్ల తరబడి ఈ దందా సాగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, కోదాడలో సాగుతున్న ఈ 'నూనె' మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### రేషన్ బియ్యం, గంజాయి, కల్తీ నూనె, ధాన్యం, ఇసుక,ఏదైనా అడ్డదారే!

తెలంగాణ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న ఉచిత రేషన్ బియ్యం అక్రమార్కుల పాలిట వరంగా మారింది. కోదాడ సరిహద్దు కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.పల్లెల్లోని పేదల నుండి కిలో రూ.10 నుండి రూ. 15 కి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్న దళారులు, వాటిని రహస్య గోదాములకు తరలిస్తున్నారు. అక్కడ నుండి రాత్రి వేళల్లో లారీలు, డీసీఎంల ద్వారా కోదాడ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కృష్ణా జిల్లాలకు తరలిస్తున్నారు. అక్కడ పాలిష్ పట్టి మళ్ళీ కొత్త బస్తాల్లో నింపి భారీ ధరలకు విక్రయిస్తూ సామాన్యుల పొట్ట కొడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ఏజెన్సీ ప్రాంతాల నుండి వస్తున్న గంజాయిని కోదాడ మీదుగా హైదరాబాద్, మహారాష్ట్రలకు తరలిస్తున్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాలు, కాలేజీల సమీపంలో గంజాయి ప్యాకెట్లు యథేచ్ఛగా లభిస్తున్నాయని సమాచారం. ఇంత బహిరంగంగా గంజాయి దందా సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు దాడులు



నిర్వహించకపోవడం అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో సన్న రకం ధాన్యాన్ని తక్కువ ధరకే కొంటున్న దళారులు, వాటిని లారీలు మరియు ట్రాక్టర్లలో రహస్యంగా కోదాడకు తరలిస్తున్నారు. ఇక్కడి స్థానిక రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలను ఉపయోగించి లేదా అధికారులతో కుమ్మక్కై ఈ ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయిస్తున్నారు. క్వింటాకు వచ్చే రూ. 500 బోనస్‌ను అడ్డదారిలో పొందుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.గత మూడు రోజుల క్రితం రాత్రి వేళల్లో ఏపీ నుండి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఎటువంటి వే బిల్లులు, అనుమతి పత్రాలు లేకుండా రహస్య మార్గాల ద్వారా ఈ రవాణా సాగుతోంది. పోలీసులు జరిపిన ఈ దాడితో ఇసుక మాఫియాలో వణుకు మొదలైనప్పటికీ, ఇతర అక్రమ దందాలు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ గారు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కోదాడ సరిహద్దుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహించి, ఇసుక, గంజాయి, కల్తీ నూనె వంటి అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపాలని, బాధ్యులైన సూత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



# రఘునాథపూర్ ప్రభుత్వ పాఠాశా కు స్థల దాత సరస్వతమ్మ ఘున నివాళి.

రాజాపేట, మర్చి 12(ప్రజా జ్యోతి )రాజపేట మండలం



రఘునాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి 1990 సంవత్సరంలో రెండున్నర ఎకరాల భూమితో పాటు 1,20,000 రూపాయలను నగదును ఇచ్చిన గొప్ప మనసున్న మహనీయుడు దాతలు కీర్తిశేషులు సంగిశెట్టి శెశీబయ్య సతీమణి సంగిశెట్టి సరస్వతమ్మ మృతి చెందారు. ఆమె మృతి పట్ల పాఠశాలలో గురువారం సంతాపం ప్రకటించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి వారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రధానోపాధ్యాయులు కే మనోజ్ కుమార్ తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి సానుభూతి ప్రగాడ తెలిపారు. ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు గ్రామ మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్ మాజీ ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ బింగి రమేష్, సామల భాస్కర్, బూరేల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ తరపున ముస్లిం సోదరులకు తోఫా అందజేత

రాజాపేట మార్చి 12 (ప్రజా జ్యోతి )రాజపేట మండల కేంద్రంలో, చల్లూరు గ్రామాల్లో ప్రభుత్వ విప్ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య సతీమణి బీర్ల అనిత ఫౌండేషన్



చైర్మన్ సహకారంతో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా (కానుక ) గురువారం సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ రాజపేట ఉప సర్పంచ్ కేదార్ గౌడ్ టౌన్ అధ్యక్షుడు ఐరన్ నవీన్ కుమార్ డాక్టర్ చింతల రవి గొల్ల నస్వామి చల్లూరు సర్పంచ్ రూప బాల్ నర్సయ్య ఉపసర్పంచ్ బొంత సుధాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్ వార్డ్ మెంబర్లు నాయకులు ఇంజనరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల ఇండ్ల జోలికొస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతాం

ఆలేరు మార్చి 12 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల ఇండ్ల జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామని బిజెపి ఆలేరు మండల, పట్టణ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి, నంద గంగేష్ లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఆలేరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలుగా పేద ప్రజలనే టార్గెట్ చేస్తూ మూసి సుందరి కరణ, హైడ్రా అంటూ పేద ప్రజల ఇండ్లను కూల్చి వారిని రోడ్డుపై పడేశారు. ఇప్పుడు నిషేధిత జాబితా( పి ఓ టి )అంటూ పేద ప్రజల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఎన్నో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిషేధిత ఇండ్ల జాబితా గురించి ప్రజలకు తెలపకుండా బిజెపి ఎతీం చీకటి ఒప్పందాలంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా కార్యదర్శి కామటికారి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కడుతున్న లబ్ధిదారులకు సరిగా బిల్లులు రాక మధ్యలోనే నిలిపివేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఇండ్ల జోలికి వస్తే బిజెపి పార్టీ పేద ప్రజలకు అండగా ఉండి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఇండ్ల నిషేధిత జాబితా విడుదల చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయాన్ని మభ్యపెడుతూ స్థానిక ఎమ్మెల్యే బీజేపీపై బూరద చెల్లె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆరోపణ చేస్తే భయపడేది లేదని ఇండ్ల జోలికి వస్తే గ్రామాల్లో ఎమ్మెల్యేని బిజెపి నాయకులు ప్రజలతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్డేమాన్ నరేందర్ ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్ జిల్లా నాయకులు తునికి దశరథ మండల కార్యదర్శి బైరి మహేందర్ వడ్డేపల్లి కిషన్ తదితరులున్నారు.





# చింతపల్లి మండలంలోని ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చింతపల్లి మార్చి 12 (ప్రజాజ్యోతి)

చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే బాలునాయక్ సుడిగాలి పర్యటన చేశారు.గురువారం నెల్వలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లలోకి గృహప్రవేశ కార్యక్రమం అనంతరం అదే గ్రామం నుండి మల్లపురాజుపల్లి గ్రామానికి 4 కోట్ల 75 లక్షల వ్యయంతో బీటీ రోడ్డునిర్మాణంతో పాటు బ్రిడ్జి నిర్మాణ వస్తువులకు శంకుస్థాపన చేశారు.అనంతరం దేన్యతాండ,భోత్యతండా,భాలాజి తండా,ధైర్యపూరి, తండా,చింతపల్లి గ్రామాలల్లో 50 లక్షలతో మహిళ సమైక్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా వివిధ గ్రామాల్లో 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.ఇలా వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టాన్ని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పటించుకోకుండా కాంట్రాక్టర్ల పేరుతో దోచుకొని దాచుకోవడమే సరిపోయిందని హెద్దేవా చేశారు.పదేళ్ల పరిపాలన చేసిన గత ప్రభుత్వం మాయ మాటలతో కాలయాపన చేసిందేగాని గ్రామాలల్లో అభివృద్ధి చేసింది ఏమిలేదన్నారు.పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు.ఇలా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేకమార్లు ప్రజలను మోసం చేస్తూ వచ్చిందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని,నాయకులే గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరం చేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేదకు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేష్టల ప్రభుత్వం అన్నారు.దేవరకొండ నిహాజకవర్గంలో ఉన్న ప్రత గ్రామాన్ని ఆదర్శ గ్రామాలు గా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు అందలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడొద్దన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,మాజీ ఎంపీపీ పవన్ ,ఎరుకల వెంకయ్య, సర్పచులు ఆవుల నాగేశ్వర మల్లయ్య,కాసారపు శ్వేతా శ్రీనివాస్,అలివేలు బీమా నాయక్,మాజీ సర్పంచి కాయితీ జితేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ముచ్చర్ల యాదగిరి,నర్సింహ రెడ్డి,ఎంపీటీసీలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ




మిర్యాలగూడ,మార్చి 12, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు,కృష్ణాపురం గ్రామాలలో నిర్వహించారు.మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల వల్ల ఉత్పన్నమయ్యే దుష్ప్రభావాలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు ఏ విధంగా దూరంగా ఉండాలో తెలియచెప్తు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి, నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్ కుమార్రెడ్డి, శ్రీను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్.స్వప్న, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం టెండర్ల వేలం ప్రకటన

నార్కట్ పల్లి మార్చి 12( ప్రజా జ్యోతి): పార్వతి జడల



రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్1 వేలంలో కోడెల సేకరణ హక్కు రూ"14,05,555/-, వడి బియ్యం సేకరణ హక్కు రూ,18,55,555/-, వాహనములకు బొట్టు పెట్టు హక్కు రూ,11,00,666/- ఇత్తడి గంటలుసేకరణ హక్కు రూ. 1-51-111/-5 లాకర్లు నిర్వహించుకుని హక్కు రూ, 5,10-0000/- ద్వార మొత్తం రూపాయలు"50-22887/- ఉంది. ఇవే టెండర్లను గత సంవత్సరం తో పోల్చి చూడగా గత ప్రస్తుత సంవత్సరం రూ,13,2,888/- అధికంగా వచ్చాయని గురువారం జరిగిన టెండర్ల ప్రకటనలలో దేవాదాయ పరిశీలకు రాలు సుమతి పత్రికా ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మోహన్ బాబు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన. మాజీ ఎమ్మెల్యే

నాగారం మార్చి 12 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ముదిగొండ లాజర్ మాతృమూర్తి అయినా ముదిగొండ రామ లచ్చమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సల్ల రమేష్ మామ అయిన బత్తుల వెంకన్న ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ విచ్చేసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, బాల మల్లు, చంద్రమౌళి, రాజు, అందే సైదులు, సతీష్, సుధాకర్, వీరయ్య, ప్రవీణ్, చిరంజీవి, మణికుమార్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.



# మొదలైన గ్యాస్ కష్టాలు.. లబోదిబోమంటున్న వినియోగదారులు

**ఇదే అదునుగా సొమ్ము చేసుకుంటున్న ఏజెన్సీ యజమానులు గ్యాస్ డెలివరీ బాయ్స్**

**బ్లాక్లో సిలిండర్ ధర 16 నుంచి 1700**

**గ్యాస్ బుకింగ్ అవ్వక వినియోగదారుల ఇక్కట్లు**

**ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ ఫ్రీగా దొరికేటట్లు చూడాలని వినియోగదారుల వేడుకోలు**

**వేములపల్లి మార్చి 12 (ప్రజా జ్యోతి) :-**

ఉత్తర ఆసియా ఖండంలో యుద్ధాలు జరుగుతున్న సంగతి మనకు తెలిసిందే ఈ పరిస్థితుల దృష్ట్యా ఇంధనం మూడు చమురు గ్యాస్ పై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయాలు చర్చించుకున్న లోపే వంటగ్యాస్కు రెక్కలు వచ్చి వినియోగదారుడికి అందని ద్రాక్షగా తయారైంది. ఇంట్లో ఒకసారిగా గ్యాస్ లు అయిపోతుండడంతో బుకింగ్లు సైతం మొరాయిస్తుండడంతో ప్రజలు గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

బ్లాక్ లో ఒక్క సిలిండర్ కు 1600 అడుగుతున్న వైనం

గ్యాస్ వినియోగదారులకు ఇంట్లో వంట చేసుకునే మహిళలు గ్యాస్ ప్రభుత్వపరంగా బుకింగ్ కాకపోవడంతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకున్న గ్యాస్ డెలివరీ చేసే బాయిలు ఒక్క బండపై 1600 రూపాయలు ఛార్జ్ చేస్తున్నట్లు వినికిడి. ఒక్క గ్యాస్ బండ 1600 రూపాయలు అయితే సామాన్యుడు ఎలా బతకాలని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అయితే గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారికి 1150 రూపాయలకే గ్యాస్ అందుతుంది. కానీ బుకింగ్లు కాకపోవడంతో మా పరిస్థితి ఏంటి అని వినియోగదారులు లబోదిబోమంటున్నారు.

ఒక్క బండపై బాదిన 450 రూపాయలు ఎవరికి?

ప్రస్తుతం గ్యాస్ వినియోగదారుడికి బ్లాక్లో ఒక బండ గ్యాస్ కావాలి అంటే 1600 రూపాయలు అడుగుతున్నారు. బుకింగు చేసుకున్న వారికి 1150 రూపాయలు మాత్రమే. మిగతా 450 రూపాయలు గ్యాస్ ఏజెన్సీ యజమానులకా...లేక గ్యాస్ డెలివరీ చేసే బాయి లకా..అని వినియోగదారులు తీవ్ర చర్చలో



మునిగిపోతున్నారు.

చిన్న మధ్య తరహా వ్యాపారుల పరిస్థితి ఏమిటి

ప్రస్తుత పరిస్థితులలో తీవ్రంగా గ్యాస్ కష్టాలు మొదలయ్యాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చిన్న మధ్య తరహా హోటల్స్ నడుపుకునే వ్యాపారస్తుల పరిస్థితి జీవన విధానం ప్రశ్నార్ధకంగా మారింది. ఇంత ఇంత రేట్లు పెట్టి గ్యాస్ బండలుకొని వ్యాపారం చేయాలంటే చాలా ఇబ్బందికరమని వ్యాపారస్తులు బోరుమంటున్నారు. ఒక్క బండ సిలిండర్ ధర ఒక్కసారిగా 450 రూపాయలు పెరగడంతో తమ జీవిత గమ్యం ఎటు పోతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు.

# పదో తరగతి పరీక్షలు భయపడకుండా రాయాలి

**పదో తరగతి విద్యార్థులకు ధైర్యం చెప్పిన డిఎస్పీ శివరాంరెడ్డి**

**విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు,పంపిణీ**





**నల్లగొండ మార్చి 12 (ప్రజా జ్యోతి)**

భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టిఎన్జీవో భవనంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గోండ డిఎస్పీ శివరాం రెడ్డి హజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని పొమ్ము చేయకుండా విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 14వ తారీఖున జరగబోయే పదోతరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా భయపడకుండా నిర్భయంగా పరీక్షలను రాయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో నల్గొండ జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆ విధంగా విద్యార్థులు దృఢ సంకల్పంతో పరీక్షలకు హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది. విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని బట్టి చదలు చదవకుండా ఉండాలని కోరారు. విద్యార్థుల శ్రమ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని గుర్తు చేశారు. పరీక్షల సమయంలో సెల్ ఫోన్లు టీవీలకు సోషల్ మీడియాకు మరియు ఎలాంటి ఆలోచనలు లేకుండా ఎంతో ప్రశాంతతతో పరీక్షలను రాయలన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఐఏఎస్ ఐపిఎస్ ఇంకా ఉన్నతమైన స్థానాల్లో మీరందరూ ఉండాలని కోరారు. భవిష్యత్తులో ఏ కాంపిటీటివ్ ఎగ్జామ్ రాయాలన్నా పదో తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగానే ఉద్యో గం పొందడానికీ ఆస్కారం ఉంటుందని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం నినాదంతో ఏర్పడి ఎప్పుడు విద్యార్థుల సమస్యల కోసం ఆందోళనలే కాకుండా పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు పరీక్షలకు హాజరు అయ్యేంతవరకు విద్యార్థుల వెన్నంటే వుండి విద్యార్థుల్లో మనోధైర్యం నింపిన ఎస్ ఎఫ్ ఐ సంఘాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజశేఖరరెడ్డి,ఎస్ లచ్చిరెడ్డి ఎం వి ఆర్ స్కూల్ అధినేత రవికుమార్, వ్యాల్యూస్ కళాశాల అధ్యాపకులు శృజన్, టి ఎన్ జి ఓ నాయకులు డిఐ రాజు, కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున , డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మం పాటి శంకర్, ఎస్ ఎఫ్ ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి.. పెనపహాడ్ ఎస్సై గోపికృష్ణ

**పెన్ పహాడ్ మండలం మార్చి 12 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా పెన్ పహడ్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించారు. విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటూ నిరంతర సాధన చేస్తే లక్ష్యాలను అందిపుచ్చుకోవచ్చని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఎస్సై తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం ధైర్యం కల్పించారు. లక్ష్యం కోసం నిరంతర సాధన చేయాలని శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మంచి ఫలితాలు సాధించాలని. నిరంతర సాధన చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుతారని క్రింది స్థాయిలోనే కష్టపడటం అలవాటైతే పై తరగతులకు పోతే సులభతరం అవుతుందని గుర్తు చేశారు.



## వృత్తిదారుల బడ్జెట్ విడుదల చేయాలి

**- క్షౌర వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదం విష్ణు**



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి)**

2025--26 సంవత్సరానికి వృత్తిదారులకు కేటాయించిన బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదం విష్ణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి సిపిఎం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో రాజీవ్ యువశక్తి పథకం ద్వారా ఎంపికైన సుమారు 13 వేల మంది చేతివృత్తిదారులకు ఇప్పటివరకు నిధులు విడుదల చేయకపోవడం నిర్లక్ష్యమని విమర్శించారు. వృత్తిదారులకు కేటాయించిన బడ్జెట్‌ను మార్చి 31లోపు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 17న ఇంద్రాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## దేవస్థానాలా భూములకు మినహాయింపు ఇవ్వాలి

**అడ్డగూడూరు మార్చి 12 (ప్రజాజ్యోతి)**

అడ్డగూడూరు, మండల పరిధిలోని రేపాక (డి) గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణలో యాదవుల కులదైవమైన గంగాదేవి గుట్ట ప్రాంతంలోని దేవస్థానాల భూములను మినహాయించాలని యాదవ కులస్తులు కోరారు గురువారం గంగాదేవి గుట్ట వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 165లో సుమారు 185 ఎకరాల భూమిని ప్రభుత్వం పారిశ్రామిక అవసరాల కోసం సేకరిస్తోందని తెలిపారు. ఈ ప్రాంతంలో 300 సంవత్సరాలుగా గంగాదేవి, లింగమంతుల స్వామి, కోటప్ప దేవాలయాలు ఉన్నాయని



పేర్కొన్నారు తమ జీవనాధారం అయిన గొర్ల మేపే గుట్టలను మినహాయించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు లేకపోతే ధర్నాలు, రాస్తారోకోలు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో యాదవ సంఘం గ్రామస్తులు యాదవ్ సంఘం అధ్యక్షుడు గొలుసుల ముత్తయ్య పెద్ద గొల్ల ముక్కామల లింగయ్య గొలుసుల నరసింహ సారి గొల్ల ముక్కామల సైదులు నరేష్ ముక్కామల శ్యాంసుందర్ యాదవులు గొలుసుల ఉపేందర్ సిహెచ్ రామనర్సయ్య జి నవీను ఎం గణేష్ జి నాగరాజు గంగయ్య వెంకటేశ్వర్లు నాగరాజు ఉమేష్ మల్లయ్య యాదగిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..



### కోదాడ లో షాదీ ఖానా కు 3 కోట్లు, ఈద్గా కు 2 కోట్లు మంజూరు..

### ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలి....

### ముస్లిం యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం...

### డీలర్ లు కృత్రిమ గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు...

### రేపు గ్యాస్ సమస్య పై చీఫ్ సెక్రటరీ, గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం...

### ముస్లిం సోదరులకు ముందస్తు గా ఈద్ ముబారక్ .... మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి

### జబ్బార్ సామాజిక సేవ అభినందనీయం

### ఉర్దూలో ఆకట్టుకున్న మంత్రి, ఎమ్మెల్యే ల ప్రసంగం....

**కోదాడ టౌన్,మార్చి12 (ప్రజా జ్యోతి):**

ముస్లిం ల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురు వారం కోదాడ పట్టణం లో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జబ్బార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ను ఆయన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి తో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లౌకిక ప్రభుత్వం అన్నారు. కోదాడ లో ముస్లిం ల సంక్షేమానికి తాను తన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లిం ల షాది ఖానా కు 3 కోట్లు, ఈద్గా కు 2 కోట్లు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలన్నారు. ముస్లిం యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జబ్బార్ తనకు మంచి మిత్రుడని, జబ్బార్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు.కాగా రాష్ట్రం లో






ఏర్పడ్డ గ్యాస్ కొరత పై విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ డీలర్ లు కృత్రిమ గ్యాస్ కొరత సృష్టిస్తే కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు.రేపు హైదరాబాద్ లో ఈ సమస్య పై చీఫ్ సెక్రటరీ తో , గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి గ్యాస్ కొరత లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్లు ఎర్నేని బాబు,పారా సీతయ్య, అల్తాఫ్ హుస్సేన్,చింతల పాటి శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, బాజన్, కౌన్సిలర్ లు షాబుద్దిన్,షఫీ, మైనార్టీ నాయకులు యజాజ్,మహిమూద్, జానీ, షమ్మీ,అలీ భాయ్, ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ శంకర్ నాయక్, కమిషనర్ రమాదేవి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.



# ప్రజల మన్ననలు పొందేలా ప్రజాప్రతినిధులు పని చేయాలి

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి)**

:ప్రజల మన్ననలు పొందేలా ప్రజాప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు,మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్లు,ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగామంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి,రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజల కోసం రాష్ట్ర,కేంద్ర




ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు అవి చేరేలా చూడాలని తెలిపారు.ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని అన్నారు.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు.పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని,గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని అన్నారు.మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని తెలిపారు.ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని,ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు.చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని,ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని పేర్కొన్నారు.పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా,రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు.ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని తెలిపారు.రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం





ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు.సీసీ రోడ్ల, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు.తెలంగాణలో ఈ ఖరీఫ్ సీజన్ లో దేశంలో ఎక్కడ లేని విధంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండినదని, రైతుల నుండి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, ఒక ఖరీఫ్ పంటకే రైతులకు 20 వేల కోట్లు చెల్లించామని అన్నారు. కొనుగోలు బోనస్ కింద 40 వేల కోట్లు చెల్లించామని,ఈ రబీ సీజన్లో 90 లక్షల మెట్రిక్ తన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయుటకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.రాష్ట్రంలో కొత్తగా 47750 కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తున్నామని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియని, ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే అర్హతను బట్టి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు.సన్న బియ్యం కోసం ఒక సంవత్సరానికి 14 వేల కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని, దేవాదుల ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకురావడానికి పనులు జరుగుతున్నాయని అన్నారు.ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు.నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించు కోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు.99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు,99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ, మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.ఇంటారాక్టివ్ సెషన్ లాగా నేటి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పట్టణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు విధి నిర్వహణ, ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలు ప్రజలకు అందించేందుకు ఉన్న నిబంధనలు విధివిధానాల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి తమ గ్రామం, మున్సిపల్ వార్డు,డివిజన్ పరిధిలో నిబంధనల ప్రకారం బాగా పనిచేసి జాతీయస్థాయిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,జెడ్పీ సిఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డివైఎస్ఓ వెంకట రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి**

):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్ కన్వెన్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వీక్షించారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు.ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, సీఈఓ జడ్పీ శిరీష తదితరులు పాల్గొన్నారు.ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాట్లలో సీనియర్ అసిస్టెంట్ పి.సుధాకర్, రికార్డు అసిస్టెంట్ అనిల్ కుమార్, రహీం, అశోక్, నరేష్ పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత స్థానం - ఎస్సై సందీప్ రెడ్డి

చింతలపాలెం, మార్చి 12 (ప్రజా జ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రక్షణ పరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై, సత్ప్రవర్తనపై, జీవిత లక్ష్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై సందీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సమయపాలన తో చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు తెలియజేయడం వల్లనే ఎక్కువగా సైబర్ మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సమాజంలోని ఇతరులను కూడా ఈ విషయాలపై చైతన్యపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తా.!

**- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**- శిక్షణ తరగతులకు హాజరైన పాలకవర్గం**

**హాలియా,మార్చి12(ప్రజా జ్యోతి)**

గడచిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా ఎన్నికైన సభ్యులకు గురువారం నల్లగొండ పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కార్యక్రమం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై మేయర్లు డిప్యూటీ మేయర్లు మున్సిపల్ చైర్ పర్సన్ లు వైస్ చైర్పర్సన్ లు కార్పోరేటర్లు కౌన్సిలర్లు కు మార్గ నిర్దేశం చేశారు. శిక్షణ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌలిక వసతుల విస్తరణ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి



కావలసిన నిధులను అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శ్రీను,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,బొంగరాల యేసు రాజు,మహమ్మద్ గౌహర్ జబీన్,మజహర్,చేరుపల్లి ముత్యాలు,పిల్లి చంద్రకళ ఆంజనేయులు,దేపావత్ ప్రసాద్, నాయక్,ఎడవల్లి మేరీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

## వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి





**నల్గొండ మార్చి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నల్గొండ జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లకు ఎలాంటి కొరతలేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గురువారం అయన తన చాంబర్లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు. హెచ్ పి సీఎల్, ఐఓసీఎల్, బిపిసిఎల్ 3 ఎల్పిజి గ్యాస్ ఆయిల్ కంపెనీలు ఎల్ పి జి గ్యాస్ ను సరఫరా చేస్తున్నాయని, కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ గ్యాస్ పెట్రోలియం ఆదేశాల మేరకు గడిచిన 3 రోజుల నుండి కమర్షియల్ గ్యాస్ సరఫరాలో మాత్రమే కొరత ఉందని ,అయితే గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరా లో ఏలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కమర్షియల్ సరఫరాలో ఏర్పడిన కొరతను అధిగమించేందుకు ఉపశమనం వైపు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. కమర్షియల్ ఏజెన్సీస్ కొన్నిచోట్ల గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి రాగా, జిల్లాలో అలాంటి వారిని 16 మందిని గుర్తించి వారిపై నిత్యావసరాల చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను ఎవరైనా కమర్షియల్ గా వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరతలేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. గ్యాస్ బుక్ చేసుకునేందుకు ఇదివరకు 21 రోజుల సమయం ఉండేదని, దానిని ఇటీవల 45 రోజులకు మార్చడం జరిగిందని, సీనియారిటీ ప్రకారం ఏజెన్సీలు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సరిపోయినంతగా ఉందని కలెక్టర్ మరోసారి చెప్పారు. ప్రజలు మోసపూరిత మాటలు చెప్పే దళారీలు, గ్యాస్ ఏజెన్సీల మాటలు నమ్మవద్దని ఆయన తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సర్ఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1442, లేదా వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలని ఆయన కోరారు. గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశం, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## సామాన్యులకు గ్యాస్ కష్టాలు లేకుండా చూస్తాం



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి):కేంద్రంతో కో ఆర్డినేషన్ చేసుకుంటూ సామాన్యులకు గ్యాస్ కష్టాలు లేకుండా చూస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సులో పాల్గొన్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.గ్యాస్ బ్లాక్ మార్కెట్ పై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు.డీలర్లు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవన్నారు.గ్యాస్ నిల్వలకు సంబంధించి నేడు చీఫ్ సెక్రటరీ,సివిల్ సప్లయ్ కమీషనర్ లతో చర్చిస్తామని తెలిపారు.ప్రతి డీలర్ దగ్గర స్టాక్ ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు.

## ద్వితీయ స్థానం సాధించిన పిల్లుట్ల చైత్ర

చిలుకూరు మార్చి12:( ప్రజా జ్యోతి )

చిలుకూరు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థిని పిల్లుట్ల చైత్ర




సూర్యపేట జిల్లాలో బుధవారం జరిగిన ఎంయుఎన్ మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాంలో జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సాధించింది ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఆ సబ్జెక్టు బోధించినటువంటి ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రాజారాం అభినందించారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థికి ఖర్చుల నిమిత్తం తెలుగు ఉపాధ్యాయిని డాక్టర్ సజ్జనకు కుమారి 500 రూపాయలు బహుకరించారు.పలువురు గ్రామస్తులు విద్యా కమిటీ వారు అభినందించారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం...

నాగారం మార్చి 12 ప్రజా జ్యోతి.

నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ముదిగొండ జయరాజు మాతృమూర్తి రామ లచ్చమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయలు అందించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొంకూరు మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎర్ర రవికాంత్, కోశాధికారి గాజుల సురేష్. ఉప్పలయ్య, గోడిశాల అనిల్, ఎస్కే రఫీ, బొంకూరి ఎల్లేష్, పెరమళ్ళ సామెల్, కల్లెట్లపల్లి సూరయ్య . మామిడి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు



# సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

**రానున్న 5 సంవత్సరాల కాలంలో సర్పంచులు గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి**

**గ్రామ పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలి**

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ మార్చి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి): సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్స్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై గ్రామీణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులతో మంత్రి మాట్లాడుతూ రానున్న 5 సంవత్సరాల కాలంలో సర్పంచులు గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేకించి ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆదుకోవడం ద్వారా సర్పంచుల గౌరవం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నదని, 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తున్నదని, నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల డిసెంబర్ 9న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంతున్నామని, ఈ పాఠశాలలో అన్ని కుటుంబాల వారు ఒకేచోట చదివేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ధనవంతులతో పాటు పేదవారు కూడా సన్నబియ్యం తినేలా అర్హులైన వారందరికీ సన్నబియమిస్తున్నామని, ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి ఉచిత విద్యుత్తు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు వస్తే మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని, సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళితే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సర్పంచులు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని, ముఖ్యంగా గ్రామపంచాయతీల సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి చర్చించాలని, ఇందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచుల పాత్ర, బాధ్యతలు అలాగే వివిధ ప్రభుత్వ పథకాల పై ఆయా శాఖల అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్పంచ్ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



